




www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం

14 ఆగస్టు 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## రేషన్ కార్డుకు కొత్త భద్రతా కవచం

### నకిలీ కార్డులకు అడ్డుకట్ట వేసేలా అధునాతన భద్రతా ఫీచర్లు

- క్యూఆర్ కోడ్‌తో లబ్ధిదారుల వివరాల డిజిటల్ ధ్రువీకరణ
- హోలోగ్రామ్, వాటర్‌మార్క్, మైక్రో ప్రింటింగ్‌తో ప్రత్యేక రక్షణ
- చేతితో తడిమితే గుర్తించేలా ఉబ్బెత్తు అక్షరాల ముద్రణ
- యూవీ కాంతిలో మాత్రమే కనిపించే రహస్య ప్రభుత్వ చిహ్నం
- సంగారెడ్డిలో సీఎం రేవంత్‌చేతుల మీదుగా కొత్త కార్డుల పంపిణీ
- లబ్ధిదారుల గుర్తింపును మరింత పటిష్ఠం చేసే చర్యలు

హైదరాబాద్: తెలంగాణలో రేషన్ కార్డుల రూపురేఖలు మారనున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్ధిదారుల గుర్తింపును మరింత పటిష్ఠం చేయడంతోపాటు నకిలీ కార్డులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కొత్త ఫుడ్ సెక్యూరిటీ కార్డులను అందుబాటులోకి తీసుకువస్తోంది. 'స్మార్ట్ రేషన్‌కార్డు'గా పిలుస్తున్న ఈ కార్డుల్లో సాధారణంగా కనిపించే భద్రతా అంశాలతోపాటు ప్రత్యేకంగా గుర్తించగలిగే రహస్య భద్రతా సాంకేతికతలను కూడా పొందుపరిచారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

- మిగతా 2వ పేజీలో

## అధికారం కోసం క్షుద్రపూజలా?

- ప్రతిపక్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు
- కరువు రావాలని కోరుకోవడం దుర్మార్గమైన రాజకీయమని విమర్శ
- ఎల్‌నినో ఉన్నా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిశాయని వెల్లడి
- కూకట్‌పల్లిలో తొలి ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన
- పేదలకు ఉచిత స్థలంతో ఇళ్లు.. రిజిస్ట్రేషన్ రుసుములూ రద్దు
- 22ఏ భూముల సమస్యలను పరిష్కరిస్తామని హామీ
- కూకట్‌పల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు




హైదరాబాద్: రాజకీయ ప్రత్యర్థులు తన ప్రభుత్వంపై క్షుద్ర పూజలు, చేతబడులు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో కరువు రావాలని, ప్రజలు ఇబ్బందులు పడాలని, ప్రభుత్వం అపఖ్యాతి పాలవ్వాలని కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అయితే ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు, దైవానుగ్రహం ఉన్నాయని వ్యాఖ్యానించారు. గురువారం కూకట్‌పల్లిలో తొలి ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడారు. ప్రతికూల పరిస్థితులు రావాలని కోరుకునే రాజకీయాలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిశాయని, ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్ వంటి జలాశయాలు నిండాయని తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య కూడా తలెత్తలేదని పేర్కొన్నారు. మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నందున ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని చెప్పారు.

**నగరంలోనే పేదలకు సొంత గూడు**

పేదల కోసం నిర్మించే ఇళ్లకు నగరానికి దూరంగా స్థలాలు కేటాయించడం వల్ల వారి జీవనం మరింత భారమవుతుందని సీఎం అన్నారు. గతంలో నగరానికి 40 నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఇళ్ల నిర్మాణం చేపట్టడంతో ఉపాధి కోసం నగరానికి వచ్చే పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. అందుకే కూకట్‌పల్లిలో సుమారు 11 ఎకరాల విలువైన స్థలంలో

- మిగతా 2వ పేజీలో

## హీరోలు రానా, వెంకటేశ్ లకు ఎదురుదెబ్బ
## కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ



- ఫిలింనగర్‌లోని ఆస్తి వివాదానికి సంబంధించి కేసు
- సివిల్ వివాదంతో పాటు క్రిమినల్ కేసు కూడా కొనసాగవచ్చన్న హైకోర్టు
- కింది కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశం

## 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు..
## ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక

- ఓటరు జాబితా సవరణ పేరుతో జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్న సీఈఓ
- ఫారం తిరస్కరణకు గురైందంటూ రూ.5 కట్టాలని మోసపూరిత సందేశాలు
- బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు చెప్పొద్దని అధికారుల సూచన
- ఎన్నికల సంఘం ఇలాంటి కాల్స్ చేయదని, డబ్బులు అడగదని స్పష్టీకరణ
- అనుమానిత సందేశాలపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి




## కాళేశ్వరం, యూనిటీ మాల్‌పై
## కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలి

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై రఘునందన్ రావు ధ్వజం
- కాళేశ్వరం అక్రమాలపై డీపీఆర్ నుంచి విచారణ జరిపించాలన్న రఘునందన్‌రావు
- కాంగ్రెస్ తప్పులపై కూడా విచారణ జరపాలని డిమాండ్
- ప్రజలను దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీపడుతున్నాయని విమర్శ





## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

- ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు
- 'వందేమాతరం'కు చట్టబద్ధ ? రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన
- రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు
- చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు

పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా

- మిగతా 2వ పేజీలో

## విద్యుత్ ప్రమాదాలకు బాధ్యత తప్పదు

- విద్యుదాఘాత మరణాల్లో విద్యుత్ అధికారులదే ప్రధాన బాధ్యత
- అయితే ప్రతి ఘటనకూ సంపూర్ణ బాధ్యత వర్తించదన్న సుప్రీంకోర్టు
- విద్యుత్ సరఫరా అత్యంత ప్రమాదకరమైన వ్యవస్థగా ధర్మాసనం వ్యాఖ్య
- ప్రమాద బాధితులకు పరిహారం చెల్లించాల్సిన బాధ్యత ఉంటుందని స్పష్టం
- కర్ణాటకలో 66 కేవీ, 11 కేవీ లైన్ల ప్రమాదాలపై కీలక తీర్పు
- కర్ణాటక పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ అప్పీల్‌కు అనుమతి

దిల్లీ: విద్యుత్ సరఫరా వ్యవస్థలో నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలకు విద్యుత్ అధికారులు బాధ్యత వహించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. విద్యుదాఘాతం వల్ల మరణాలు సంభవించినప్పుడు విద్యుత్ సంస్థల బాధ్యతను నిర్ధారించాల్సి ఉంటుందని పేర్కొన్న ధర్మాసనం.. ప్రతి ఘటనలోనూ ఎలాంటి మినహాయింపులూ లేకుండా పూర్తి బాధ్యతను విద్యుత్ శాఖపై మోపడం మాత్రం సరికాదని తేల్చిచెప్పింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసింది. కర్ణాటకలో చోటుచేసుకున్న రెండు విద్యుత్ ప్రమాదాలకు సంబంధించిన కేసుల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ అంశాలను స్పష్టం చేసింది. ఒక ఘటనలో క్రికెట్ బంతిని తీసుకునే ప్రయత్నంలో వ్యక్తి 66 కేవీ విద్యుత్ లైన్‌ను తాకి ప్రాణాలు కోల్పోయాడు. మరో ఘటనలో 11 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్‌ను తాకడంతో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదాలకు సంబంధించి విద్యుత్ ప్రసార సంస్థదే పూర్తి బాధ్యత అంటూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు తాజాగా పరిశీలించింది. విద్యుత్ సరఫరా, ప్రసారం అత్యంత ప్రమాదకరమైన వ్యవస్థలని ధర్మాసనం పేర్కొంది. విద్యుత్ లైన్లు, ప్రసార వ్యవస్థల నిర్వహణలో నిర్లక్ష్యం చోటుచేసుకుంటే ప్రజల ప్రాణాలకు

- మిగతా 2వ పేజీలో





## బంగ్లాదేశ్‌లో కరెంట్ కష్టాలు..
## భారత్ సహకారం కోరిన పొరుగుదేశం

- బంగ్లాదేశ్‌లో తీవ్ర విద్యుత్ సంక్షోభం
- గ్రామీణ ప్రాంతాల్లో 10 గంటల వరకు కరెంట్ కోతలు
- రాత్రి 8 గంటలకే దుకాణాలు మూసివేయాలని ప్రభుత్వ ఆదేశం
- అదనపు డీజిల్ సరఫరా చేయాలని భారత్‌ను కోరిన బంగ్లాదేశ్

పొరుగు దేశమైన బంగ్లాదేశ్ ప్రస్తుతం తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా రాజధాని ఢాకా మినహా ఇతర గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 9 నుంచి 10 గంటల పాటు విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు

- మిగతా 2వ పేజీలో



## బోధన శైలిని మెరుగుపరచుకోవాలి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.రమేష్ బాబు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 13

జగిత్యాల జిల్లా నూతన ఇంటర్మీడియట్ విద్యా అధికారిగా వై. రమేష్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ -711 ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాట్లాడుతూ నూతన సిలబస్ కు అనుగుణంగా డిజిటల్ క్లాస్ రూములు ఉపయోగించుకొని ప్రతి లెక్చరర్ తమ బోధన శైలిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి ఉచిత పుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్, యూనిఫామ్, టై, బెల్టు, షూస్ వంటివి ప్రతి విద్యార్థికి అందేలా చొరవ తీసుకోవాలని, మెరుగైన ఫలితాలను సాధించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. నర్సయ్య డా.పి.తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాజేష్, రాష్ట్ర కార్యదర్శి విజేందర్ కోశాధికారి సిహెచ్. నరసయ్య,తదితరులు పాల్గొన్నారు..



## బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రము రాయికల్లో జాతీయ జెండాలను వితరణ చేసిన బీజేపీ నేతలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 13

భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిన్న ధర్మపురి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం స్థానిక అంగడి బజార్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించి తదనంతరశీ పట్టణ ప్రజలకు జాతీయ జెండాలను వితరణ చేసి ప్రజల్లో జాతీయ భావం పెంపొందించేలా ప్రతి పౌరుడు ఈ దేశం కోసం కృషి చేయాలని తెలపడం జరిగింది. ఈ దేశం అభివృద్ధి చెందుతుంటే విదేశీ శక్తులు ఈ దేశ యువతపై విషం చిమ్ముతూ ఈ దేశంలో ఐక్యతను దెబ్బతీయడానికి నానారకాలుగా ప్రయత్నిస్తున్నారు. వారి కుటిల ప్రయత్నాలను భారత యువత అడ్డుకొని ఈ దేశ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరడం జరిగింది ఎందరో మహానుభావులు వారి యొక్క ప్రాణత్యాగాలతో నిర్మితమైన భారతావని సుసంపన్నంగా అభివృద్ధి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేలా దేశ ప్రజలందరూ పాటుపడాలని నేడు విదేశాలలో భారత పతాకం రెపరెపలాడుతూ భారతీయ యువకులకు గౌరవం దక్కుతుంది అంటే అది మోడీ గారు చేసిన ఘనతే ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి వ్యక్తి ఘనంగా జరుపుకొని వారి ఇళ్లపై త్రివర్ణ జెండాని ఎగరవేసి జాతీయతను చాటుకోవాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ కౌన్సిలర్లు పురె శ్రీధర్, వేముల మౌనిక రాము, తోపారపు ప్రశాంతి సురేష్, కునారపు మానస, పట్టణ ప్రధాన కార్యదర్శి కునారపు భూమేష్, ఉపాధ్యక్షులు అల్లే నరసయ్య, కడార్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సురతాని భాగ్యలక్ష్మి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు, వాసం రమ, నాయకులు సామల సతీష్, సింగని సతీష్, చందా రమేష్, రాజీవ్ నేత కైరం సుదర్శన్, షెట్కర్ విటల్, అందే శంకర్, సుమన్, పల్లికొండ నరేష్, శేఖర్, గోపి, రాము, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి

### -రాయికల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రజల సమస్యలను వారి వద్దనే తెలుసుకొని, వాటికి సత్వర పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని వికేంద్రీకృత పద్ధతిలో నిర్వహించేందుకు నిర్ణయించింది. ప్రభుత్వం జారీ చేసిన జి .ఓ .ఎం ఎస్ .నంబర్.4, ప్లానింగ్ (వి) డిపార్ట్మెంట్ , తేదీ: 04.08.2026 మేరకు, ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులను సంబంధిత మండల స్థాయి అధికారుల దృష్టికి నేరుగా తీసుకురావచ్చు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి, సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యలను స్వీకరించనున్నారు. ప్రజలకు విజ్ఞప్తి రాయికల్ మండల ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులతో ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి హాజరై ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని రాయికల్ మండల అభివృద్ధి అధికారి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.

## అమ్మవారు మెచ్చకుండా మట్టి కుండలోనే బోనాలు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 13( వార్త మిర్రర్ ):

నారాయణపురం శ్రావణ మాసం తొలి బోనాలను మండల వ్యాప్తంగా విజయవంతం చేయాలిమట్టి కుండల్లోనే బోనాలు సమర్పించాలి కుమ్మర సంఘం నారాయణపురం మండల అధ్యక్షులు సిలివేరు సైదులు విజ్ఞప్తిసంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా శ్రావణ మాసం తొలి బోనాల కార్యక్రమాలను కుమ్మరులు, ప్రజలు సమష్టిగా విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం మండల అధ్యక్షులు సిలివేరు సైదులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో నిర్వహించే శ్రావణ మాసం బోనాల కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ మట్టి కుండల్లోనే బోనాలు సమర్పించాలని కోరారు. మన పూర్వీకుల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, అమ్మవారికి నైవేద్యాన్ని కొత్త మట్టి కుండలోనే సమర్పించాలని సూచించారు.రాతి పాత్రలు, ఇతర ప్రత్యామ్నాయ పాత్రలను ఉపయోగించకుండా మట్టి కుండలను వినియోగించాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టి కుండల వినియోగం మన సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని తెలిపారు.అలాగే శ్రావణ మాసం తొలి బోనాలను ప్రతి గ్రామంలో కుమ్మరులు భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్నందున, ఆయా గ్రామాల్లోని కుమ్మరి కుటుంబాలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు."అమ్మవారికి నైవేద్యం -- కొత్త మట్టి కుండలోనే సమర్పిద్దాం; మన సంప్రదాయాన్ని, మన కుమ్మరి వృత్తిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం" అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం తరఫున విజ్ఞప్తి చేశారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

### -ప్రభుత్వ పాఠశాల- అనాధ పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ



మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ఉదయం అల్పాహార సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.సాహెబ్ నగర్, వనస్థలిపురంలోని గవర్నమెంట్ స్కూల్లో సుమారు 700 మంది విద్యార్థులకు ఉదయం పోషకమైన అల్పాహారం అందించడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మరియు అన్ని కార్యవర్గ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పేద మరియు అనాథ పాఠశాల విద్యార్థులకు సుమారు 300 మంది పిల్లలకు ఉదయం అల్పాహారం అందించడం జరిగింది. పోషకమైన అల్పాహారం అందించినందుకు పిల్లలు కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "మానవ సేవే మాధవ సేవ" సమాజంలోని అవసరమైన వారికి సేవ చేయడం మా సమితి యొక్క ప్రధాన లక్ష్యం.మీరు కూడా మీ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, జ్ఞాపకార్థ దినం లేదా ఏదైనా ప్రత్యేక సందర్భాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించాలనుకుంటే, కృష్ణ గోపాల్ సేవా సమితిని సంప్రదించండి ?? 8106876999



## మన ఇంటిపై జాతీయ జెండా ఎగరవేదం.! మనమంతా ఒక్కటై దేశభక్తిని చాటుదాం.!

### - దేశ ప్రధాని పిలుపుమేరకు జాతీయ జెండా ఎగరవేసిన- ప్రముఖ రియాల్టర్ బండారు మనుదీప్



ఎల్ బి నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ లోని భ్రమరాంబిక ప్రాపర్టీస్ ప్రధాన కార్యాలయ పై జాతీయ జెండాను ఎగరవేసిన భ్రమరాంబిక ప్రాపర్టీస్ సి ఎండి బండారు మనుదీప్ వారు సందర్భంగా మాట్లాడుతూ "దేశభక్తి భావాన్ని ప్రతి ఇంటికి చేర్చే ఈ మహోత్తర కార్యంలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు". ప్రతి ఇంట త్రివర్ణ పతాకం రెపరెపలాడే ఇలా చేసి "దేశం కోసం" దేశ గౌరవం కోసం" మనమంతా ఒక్కటిగా నిలవాలని తెలిపారు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని కార్యాలయంలో ఘనంగా నిర్వహించాలని ఆఫీస్ సిబ్బందికి తెలిపారు



## పెండింగ్ డీఏలను విడుదల చేయాలని వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 13ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, అన్ని రకాల పెండింగ్ బకాయిలను ఏక మొత్తంలో విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలనే తదితర డిమాండ్లతో కూడిన ఉద్యమ కార్యాచరణ లో భాగంగా, గురువారం రోజు రెండవ దశలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి మెమోరండం సమర్పించడమైనది. ఇట్టి కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్,డిటీఎఫ్ బాధ్యులు రాజశేఖర్, పద్మ,టీపీటీఎఫ్ బాధ్యులు శ్రీధర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# లాలాపేట్‌లో ఘనంగా బోనాల పండుగ, తొట్టెల ఊరేగింపు

### ......బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక: ఎమ్మెల్యే పద్మారావు గౌడ్





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 13: బోనాల పండుగను పురస్కరించుకుని లాలాపేట్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు స్టాలిన్ కృష్ణవేణి నివాసం వద్ద ఏర్పాటు చేసిన బోనాల పండుగ, తొట్టెల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తరతరాలుగా వస్తున్న బోనాల సంప్రదాయాలను కొనసాగిస్తూ, భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.బోనాల పండుగ సందర్భంగా కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన స్టాలిన్ కృష్ణవేణిని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ ప్రజలంతా ఐక్యంగా పండుగలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు, కార్యక్రమానికి హాజరైన నాయకులు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద సంఖ్యలో స్థానికులు, మహిళలు, యువత పాల్గొని బోనాల వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# పాఠశాలలో విద్య, సదుపాయాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి, ప్రత్యేక దృష్టి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అల్లీపూర్ లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే






వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండల అల్లిపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 3.50 లక్షలతో ప్రహరీ గోడ,5లక్షలతో కిచెన్ షెడ్ నిర్మాణం ,4 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం పనులకు, గ్రామంలో 6లక్షలతో సీసీ రోడ్డు, 4 లక్షలతో అంగన్వాడి భవన మరమ్మత్తు పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగాసన,అథ్లెటిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచగా వారిని అభినందించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ చేతుల మీదుగా కిష్టంపేట మాజీ సర్పంచ్ తంగేళ్ళ రమేష్ తండ్రి స్మారకార్థం రాయికల్ లయన్స్ క్లబ్ కి ఫ్రీజర్ ను అందజేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, సర్పంచ్ గౌతమి వెంకటేష్, పాక్స్ చైర్మెన్ రాజలింగం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యం.ఏ ముఖీధ్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేందర్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు, గ్రామ మండల నాయకులు, సర్పంచులు, అధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలో విద్య, సదుపాయాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి, ప్రత్యేక దృష్టి సారించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన చేయటం జరిగింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తో పాటు అల్పాహారం కూడా ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే ప్రముఖ పాత్ర ఉపాధ్యాయులది. ఉపాధ్యాయుల సలహాలు సూచనలు పాటించాలి. ఉపాధ్యాయులు చదువు తో పాటు సంస్కారం,దేశ సంస్కృతి సంప్రదాయాలు,నైతిక విలువలు కూడా బోధించాలి. 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ నిర్మాణం చేస్తున్నాం. 2500 మంది విద్యార్థులకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించబోతున్నాం అన్నారు. విద్య తోనే సామాజిక ఆర్థిక అసమానతలు తొలగుతాయి అన్నారు.

# మాదాపూర్‌లో జీషన్ మండి ద్వితీయ వార్షికోత్సవం......

మాదాపూర్ వార్త మిర్రర్ : ?మాదాపూర్‌లోని ప్రముఖ జీషాన్ మండి ద్వితీయ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ హాజరై, నిర్వాహకులతో పాటు సంస్థ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. మండి నిర్వాహకుడు సయ్యద్ షఫీక్ జగదీశ్వర్ గౌడ్‌కు సాదర స్వాగతం పలికారు. ఆహార ప్రియులకు అద్భుతమైన రుచులను అందిస్తూ జీషన్ మండి అతి తక్కువ సమయంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని జగదీశ్వర్ గౌడ్ కొనియాడారు. వినియోగదారుల నమ్మకాన్ని



నిలబెట్టుకుంటూ వ్యాపారంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నాణ్యత, రుచికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం నిర్వాహకుల సమక్షంలో కేక్ కట్ చేసి, సిబ్బందికి తినిపించారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రముఖులు, భోజన ప్రియులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మల్కాపురం ఐటీ పార్క్‌లో ఉమెన్ సేఫ్టీ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ అవేర్‌నెస్ ప్రోగ్రామ్..





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు13

మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మల్కాపురం ఐటీ పార్క్‌లోని తెలుగు పచ్చళ్ళు కంపెనీలో ఉమెన్ సేఫ్టీ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలు, వేధింపులు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసులను సంప్రదించే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సీఐ జి. మన్మధ కుమార్ సూచించారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి డి ఈ డబ్ల్యూ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది కంపెనీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొని మహిళలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు.

## 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం ప్రారంభం





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 13

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక రకమైన వ్యసనానికి అలవాటు పడుతున్న పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో, టీవీ, సెల్‌ఫోన్, బెట్టింగ్ గేమ్స్ తదితర వ్యసనాల నుంచి ప్రజలను, ముఖ్యంగా యువతను విముక్తి చేయాలనే సంకల్పంతో 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమాన్ని చేపట్టారు.భారతదేశంలో 5,000కు పైగా బ్రాంచ్‌లు, విదేశాల్లో 150కి పైగా కేంద్రాలతో సేవలందిస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని నిర్వహించారు.చౌటుప్పల్ మండలంలోని బీసీ కాలనీ 10వ వార్డులో ఉన్న బ్రహ్మకుమారి రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజ్ వెళ్లి విద్యార్థులకు, యువతకు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అలాగే వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థులతో స్కూల్ యాజమాన్యం తో ప్రతిజ్ఞ చేయించారు ప్రిన్సిపల్ స్వరూప రాణి మాట్లాడుతూ వ్యసనాలకు దూరంగా ఉండాలని నేటి పౌరులే రేపటి ఉజ్వల భారతదేశానికి పునాది ప్రతిరోజు మీకు మీరు ప్రతిజ్ఞ చేసుకోవాలి. ఈ ఎడిషన్ నుంచి దూరంగా ఉంటానని మెడిటేషన్ చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి, స్వర్ణలత, అక్కయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల దాతృత్వం చాటిన- బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ బోరం ప్రకాశ్ రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 13 ప్రాథమిక పాఠశాల తూర్పుగూడెం లోని 25 మంది విద్యార్థులకు,ప్రాథమిక పాఠశాల మందోల్లగూడెం లోని 11 మంది విద్యార్థులకు షూ,పంపిణీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనాటి చిన్నారులే రేపు భావి భారత పౌరులుగా ఎదుగుతారు కనుక క్రమశిక్షణతో కష్టపడి బాగా చదువుకోవాలని, ఆరకంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రోత్సహించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొనడం జరిగింది. షూ స్వీకరించిన చిన్నారులు చాలా ఆనందం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల తూర్పుగూడెం ఏఏపీసీ చైర్మన్ పిట్టల సంతోష,ఏడో వార్డు మెంబర్ మానే రవి కుమార్,ఎనిమిదో వార్డ్ మెంబర్ గుండు శ్రీశైలం ప్రాథమిక పాఠశాల తూర్పుగూడెం ప్రధానోపాధ్యాయులు ఎస్. పరమేష్,ఉపాధ్యాయురాలు జి. వరలక్ష్మి, మందోల్లగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ సంధ్య, గ్రామ టిఆర్ఎస్ యువకులు గుండు ప్రశాంత్,నిలిగొండ రఘు,పాల్గొన్నారు..

## కష్టకాలంలో లక్ష్మమ్మ కుటుంబానికి భరోసా

మార్చాల, ఆగస్టు 13 వార్త మిర్రర్ ప్రతినిధి:-

మార్చాల గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకట చల్మా రెడ్డి తలసాని ఇటీవల మృతి చెందిన గండికోట లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి. నిజాం, ఏ. రాంరెడ్డి, జీడిగ రాంరెడ్డి, వార్డు సభ్యులు సందడి పర్వత్ రెడ్డి, సికిందర్, మాజీ వార్డు సభ్యులు ఆదిరాల వెంకటయ్య, తాండ్ర వెంకటయ్య, దున్న భాస్కర్, నాయకులు మేకల పాండు, వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు మార్గాల రవి, వట్టేపు రామస్వామి, ఆవ తిరుపతయ్య, రత్నం, రవి, చెన్నయ్య, ఫక్రుద్దీన్, మధు కళ్యాణ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారికి మట్టి కుండలోనే నైవేద్యమే ప్రీతికరం-

### మండల అధ్యక్షులు సిలివేరు శ్రీనివాస్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 13

అమ్మవారికి మట్టికుండలనే నైవేద్యం సమర్పించడం ప్రీతికరమని మండల అధ్యక్షులు సిలివేరు శ్రీనివాస్ అన్నారు. చౌటుప్పల్ మండలం, పంతంగి గ్రామంలో శ్రావణమాసం కుమ్మరుల తొలి బోనం జాతర కార్యక్రమాన్ని గ్రామ అధ్యక్షులు వట్టిపల్లి జంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు సిలివేరు శ్రీనివాస్-ధనలక్ష్మి దంపతులు, మండల ప్రధాన కార్యదర్శి పోలేపల్లి ముత్తయ్య లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే శ్రావణమాస బోనాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరు మట్టి కుండలోనే బోనాలు సమర్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా బంగారు వెండి పాత్రలో నైవేద్యం సమర్పించడం మంచిది కాదని ఆయన అన్నారు. మట్టి కుండల వినియోగం వల్ల ఆరోగ్యం బాగా ఉంటుందని, పర్యావరణ పరిరక్షణ కూడా తోడ్పడుతుందని అన్నారు. పెద్ద ఎత్తున పంతంగి గ్రామంలో కుమ్మర్లు తోలిబోన జాతర కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కుమ్మరులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాధారపు భగవంత్, ప్రధాన కార్యదర్శి వట్టిపల్లి భాస్కర్, గ్రామ కుల పెద్దలు ఇస్తారి, సుక్కయ్య, మల్లేష్, శ్రీనివాస్, వెంకటయ్య, లింగస్వామి, సురేష్, సోమయ్య, ధనంజయ్, విజయ్, మల్కాపురం గ్రామస్తులు మల్కాజ్గిరి మల్లేష్, కుమ్మరి కులస్తుల మహిళా మణులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి...

### - ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్ట్ 13

విద్యాభివృద్ధికి సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం మండల పరిషత్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఏపీఎం యాదయ్యతో కలిసి ఏకరూప దుస్తులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఏకరూప దుస్తులతో పాటు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఉదయం విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు సైతం సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పకీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సామిడి సంధ్య, రాచకొండ భార్గవ్, జీడిముద్ల శోభ, గునుగంటి వెంకటేశం, జంగం వెంకటమ్మ, సిసి మామిళ్ళ నర్సింహ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గూడురు సునీత, వివోఏ సంతోష, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



# విద్యార్థుల చదువుకు చేయూతనిచ్చిన మహికో

కల్వకుర్తి, ఆగస్టు 13 వార్త మిర్రర్ ప్రతినిధి:-

కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మహికో కంపెనీ అధినేత బద్రి నారాయణ బార్విల్ 95వ జయంతి సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. 8, 9, 10వ తరగతులకు చెందిన విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.బద్రి నారాయణ బార్విల్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని పాఠశాలల్లో మహికో కంపెనీ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాధిక మాట్లాడుతూ.. బద్రి నారాయణ బార్విల్ జయంతి సందర్భంగా తమ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసినందుకు మహికో కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు రమణమ్మ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ డీలర్ రవీందర్ రెడ్డి, డీలర్ ఎస్రాజ్ పాషా, మహికో టీబీమ్ వినయ్, పీఈటీ పురం చంద్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు గౌడ్, విష్ణుమూర్తి, మహికో కంపెనీ ఏరియా ఇన్‌చార్జి ఎముక రవి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ వర్సిటీ రిజిస్ట్రార్‌కు శుభాకాంక్షలు

### .....దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేయాలి: డాక్టర్ ఎన్.అశోక్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 13: ది

వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ జి. మల్లేశంను విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్. అశోక్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మల్లేశంను శాలువాతో సత్కరించారు.అనంతరం విశ్వవిద్యాలయాల్లో దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు పిడబ్ల్యూడీ చట్టం--2016ను సమర్థవంతంగా అమలు చేయాలని డాక్టర్ అశోక్ కోరారు. దివ్యాంగుల హక్కుల చట్టంపై విశ్వవిద్యాలయంలో ప్రత్యేక సదస్సు నిర్వహించాలని కోరుతూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై ప్రొఫెసర్ మల్లేశం సానుకూలంగా స్పందిస్తూ సదస్సు నిర్వహణకు సమయం కేటాయిస్తామని, విశ్వవిద్యాలయంలో దివ్యాంగుల హక్కుల చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్,



విశ్వవిద్యాలయాల దివ్యాంగుల మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు దొరపల్లి దానమ్మ, రాష్ట్ర సభ్యుడు గుండె శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## ఎల్లమ్మకు భక్తుల బోనాల సమర్పణ.....

రాయదుర్గం వార్త మిర్రర్ :

రాయదుర్గం పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో శ్రీను,ఆరుణ దంపతుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ పూజలు, ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, డప్పు చప్పుళ్ల నడుమ భక్తి గీతాలు ఆలపిస్తూ ఊరేగింపుగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మేకపోతును బలి ఇచ్చి, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆండాలమ్మ శివశక్తులు రంగంలోకి వచ్చి భవిష్యవాణి చెప్పడంతో భక్తులు ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగిపోయారు. సంప్రదాయ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ప్రశాంత్‌నగర్ పరిసరాలు జాతర శోభను సంతరించుకున్నాయి. పెద్ద సంఖ్యలో మహిళలు, యువత పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి

### - బోల్గం దివాకర్ గౌడ్

కల్వకుర్తి, ఆగస్టు 13 వార్త మిర్రర్ ప్రతినిధి:-

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ యువ నాయకుడు బోల్గం దివాకర్ గౌడ్ తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపుతో ప్రారంభమైన హర్ ఘర్ తిరంగా ఉద్యమం ప్రతి భారతీయుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తూ, దేశ ఐక్యత, అఖండతకు ప్రతీకగా నిలుస్తోందన్నారు.త్రివర్ణ పతాకం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. “జెండా ఎగురుతూనే ఉండాలి.. భారత్ అభివృద్ధి చెందుతూనే ఉండాలి” అని అన్నారు. ప్రతి పౌరుడు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములై దేశ ఐక్యత, గౌరవాన్ని కాపాడాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత నాణ్యమైన విద్య

## పొన్నారం సర్పంచ్ పెంచాల మధు



వార్త మిర్రర్, మందమర్రి, ఆగస్ట్13:

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని విద్యార్థులు క్రమశిక్షణ తో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు కోరారు. గురువారం పొన్నారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన షూలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దీనిలో బాగంగానే విద్యార్థులకు యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్లను అందచేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలతో మండలం లోనే పొన్నారం పాఠశాలను ఆదర్శంగా నిలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు రాఫిల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెంచాల రాజలింగు, విఓ అద్యక్షురాలు గోగు సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

**వెంకటాపూర్ లో...**

వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే బూట్లను గ్రామ సర్పంచ్ సేగ్గం వెంకటేష్ విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు అన్ని సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా మహిళా భద్రత- బాలల రక్షణ పై అవగాహన కార్యక్రమాలు

## నేరాలు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.! జిల్లా ఎస్పీ





యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా మహిళా భద్రత మరియు బాలల రక్షణపై అవగాహన కార్యక్రమాలు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి అక్షాన్ష్ యాదవ్ గారి ఆదేశాల మేరకు, యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మహిళా భద్రత మరియు బాలల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు మరియు సాధారణ ప్రజల్లో వ్యక్తిగత భద్రత, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాల నివారణ, చట్టపరమైన రక్షణలు, నేరాలను నివేదించే విధానాలు మరియు వారి రక్షణలో పోలీసుల పాత్రపై మరింత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యంగా చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు మరియు సిబ్బంది మహిళలు, చిన్నారులపై జరిగే వివిధ రకాల హింస, వేధింపుల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా గృహ హింస, లైంగిక వేధింపులు, బాలలపై దుర్వినియోగం, ఆన్‌లైన్ దోపిడీ మరియు సైబర్ సంబంధిత ముప్పుల గురించి వివరించారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను జాగ్రత్తగా వినియోగించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా ఏదైనా నేర సంఘటన జరిగిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని పాల్గొన్న వారికి సూచించారు. బాలల రక్షణ, బాలలపై వేధింపులు మరియు దుర్వినియోగాన్ని నివారించడం, అలాగే పిల్లల్లో కనిపించే అసాధారణ ప్రవర్తన లేదా ప్రమాద సంకేతాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజ సభ్యులు గుర్తించి, వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. నేరాలు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించడం యొక్క ప్రాధాన్యతను పోలీసు సిబ్బంది వివరించారు. మహిళలు మరియు చిన్నారులకు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీస్ శాఖ తక్షణమే స్పందించి, అవసరమైన సహాయం మరియు రక్షణ అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా కల్పించారు. అలాగే పోలీస్--ప్రజల సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, మహిళలు మరియు చిన్నారులు తమకు ఏదైనా ముప్పు, వేధింపులు లేదా ప్రమాదం ఎదురైనప్పుడు భయపడకుండా, ఎటువంటి సంకోచం లేకుండా పోలీసులను ఆశ్రయించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఉంది.

**ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ మాట్లాడుతూ**

మహిళలు మరియు చిన్నారుల రక్షణ యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసుల ప్రధాన ప్రాధాన్యతల్లో ఒకటని పేర్కొన్నారు. మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలను నివారించేందుకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం పోలీస్ శాఖతో ప్రజలు సమన్వయంతో పనిచేసి సురక్షితమైన, భద్రమైన మరియు బాలల పట్ల అనుకూలమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# తాజ్‌పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాములను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్

## ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతులుగా ఎదగాలి- సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తాజ్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ గారి చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాంలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల చదువులకు, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింగ్ రావు, స్కూల్ హెడ్ మాస్టర్ సార్ ఉపాధ్యాయుల బృందం, మరియు ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మారపు రామకృష్ణ, లక్ష్మీ బాలరాజు, ఓరుగంటి మానస నాగరాజు, ఎస్.కె గాలిబి యాకూబ్, బిట్కూర్ మహేష్ స్కూల్ చైర్మన్ ఓరుగంటి రమ్య, వైస్ చైర్మన్ బొమ్మరపు అనురాధ తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొట్ర శివారులో వివాహిత దారుణ హత్య



కల్వకుర్తి, ఆగస్టు 13, వార్త మిర్రర్ ప్రతినిధి: నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొట్ర గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వివాహేతర సంబంధం నేపథ్యంలో నారుమళ్ల అనూష (22) అనే వివాహిత హత్యకు గురైంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొట్ర గ్రామానికి చెందిన అనూషకు చెన్నయ్యతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. అనూష కల్వకుర్తి పట్టణంలోని ఓ లేడీస్ కార్నర్‌లో పనిచేస్తుండగా, భర్త చెన్నయ్య హోటల్‌లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో అనూషకు అదే గ్రామానికి చెందిన రాముతో కొన్నేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగుతున్నట్లు సమాచారం. ఇటీవల ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తడంతో బుధవారం రాత్రి అనూషను గ్రామ శివారులోని ఒడ్డనిరాళ్ల వద్దకు తీసుకెళ్లి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారైనట్లు పేర్కొన్నారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, హత్యకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రాముతో పాటు అతడికి సహకరించిన మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై యుగంధర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి హత్యకు గల పూర్తి కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# పెళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా?




టీం ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన వివాహం తన తండ్రి అనారోగ్యం కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. వివాహం రద్దు అయిన తర్వాత, కాబోయే భర్త పలాష్ ముచ్చల్ తల్లి ఒక కీలక విషయాన్ని వెల్లడించింది. స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది. పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది. ఇవి కూడా చదవండిపలాష్ తల్లి మాట్లాడుతూ, "పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు" అంటూ తెలిపింది. పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే? స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.

ఎళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా? స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది. పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది. ఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.?పలాష్ తల్లి మాట్లాడుతూ, "పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు" అంటూ తెలిపింది. పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే?స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.

# ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు. రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీూజూ% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు. భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది.

దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు. రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసుకోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరిం చారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.

# టీమిండియా బ్యాటింగ్ సంక్షోభం..టెస్ట్ జట్టుకు సంజీవనిలా మారబోతున్న నలుగురు యంగ్ ప్లేయర్స్




భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారిస్తే అనేకమంది యువ ఆటగాళ్లు నిలకడగా భారీ పరుగులు చేస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఈ ఆటగాళ్లు కేవలం స్పిన్నర్లను మాత్రమే కాదు, వేగవంతమైన పేస్ బౌలింగ్‌ను కూడా తమ అద్భుతమైన టెక్నిక్, సహనంతో ఎదుర్కోగలరు. ఈ యువకులకు అవకాశం ఇస్తే, టీమిండియా బ్యాటింగ్ లైనప్‌కు కొత్త బలం చేకూరుతుంది. టెస్ట్ జట్టులో మార్పు తీసుకురాగల నలుగురు ముఖ్యమైన ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం 1. రవిచంద్రన్ స్మరణ్ కేవలం 22 సంవత్సరాల వయసులోనే రవిచంద్రన్ స్మరణ్ దేశవాళీ క్రికెట్‌లో పెద్ద పేరు సంపాదించుకున్నాడు. 2024 లో తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఈ ఆటగాడు కేవలం 19 ఇన్నింగ్స్‌లలో 1179 పరుగులు చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 78 కంటే ఎక్కువ ఉంది. అంటే అతను క్రీజ్‌లో ఎక్కువ సేపు నిలబడి ఆడగలడని అర్థం.